శుక్రవారం 09-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1 సంచిక: 419 పేజీలు: | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం

మిగతా 2లో



మనిషి జుట్టులో 90 రోజులు.. మూత్రంలో 30 రోజులు

మిగతా 3లో



గూగుల్‌లో మీరు సెర్చ్ ప్రతి దానిపై నిఘా..

మిగతా 4లో



కమిటీ కుర్రోళ్లు అందరికీ కనెక్ట్ అవుతారు

మిగతా 5లో



### నీరజ్ చోప్రా ఎవరు?

ఒలింపిక్స్ అథ్లెటిక్స్‌లో భారత్ కు మొట్టమొదటి గోల్డ్ మెడల్ సాధించిన పెట్టిన స్టార్ నీరజ్ చోప్రా. ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ కు మెండల్ అందించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఆగస్ట్ 7, 2021న టోక్యో ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్‌లో భారతదేశానికి మొట్టమొదటి బంగారు పతకాన్ని అందించి చరిత్ర సృష్టించిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. హర్యానాలోని పానిపట్ సమీపంలోని ఖండ్రా గ్రామం రైతు కుటుంబంలో డిసెంబర్ 24, 1997న జన్మించాడు. చండీగఢ్‌లోని దయానంద్ ఆంగ్లో-వేద కళాశాల నుండి పట్టభద్రుడయ్యాడు.

# చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా..

## పారిస్ ఒలింపిక్స్ భారత్ జావెలిన్ త్రో అథ్లెట్స్ నీరజ్ చోప్రాకు కు సిల్వర్ మెడల్

ముందడుగు జాతీయం

పారిస్ ఒలింపిక్స్ 2024 లో భారత్ మరో మెడల్ గెలుచుకుంది. టీమిండియా స్టార్ జావెలిన్ త్రో అథ్లెట్స్ నీరజ్ చోప్రాకు తన రెండో ఒలింపిక్ మెడల్ సాధించాడు. పారిస్ గడ్డపై తిరుగులేని ప్రదర్శనతో భారత జెండాను రెపరెపలాడించాడు. జావెలిన్ త్రో లో సిల్వర్ మెడల్ గెలిచాడు. 89.45 మీటర్లు విసిరి సిల్వర్ మెడల్ గెలిచాడు. వరుసగా రెండు ఒలింపిక్ మెడల్స్ గెలిచిన భారత అథ్లెట్ గా రికార్డు సాధించాడు. పాకిస్థాన్ కు చెందిన అర్షద్ నదీమ్ ఒలింపిక్ రికార్డును బ్రేక్ చేస్తూ ఏకంగా 92.97 మీటర్లు విసిరి గోల్డ్ మెడల్ అందుకున్నాడు. మూడో స్థానంలో ఉన్న గ్రెనడాకు చెందిన ఏ.పీటర్ 88.54 మీటర్లతో బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నాడు.

నీరజ్ చోప్రా తల్లి సరోజ్ దేవి గృహిణి, తండ్రి సతీష్ కుమార్ రైతు. క్రీడల్లోకి రాకముందు నీరజ్ చోప్రా లావుగా, అధిక బరువుతో ఉండటం చూసిన అతని కుంటుంబం

మిగతా 2లో

# ఆర్మీ సాహసాలకు ప్రజలు కన్నీటిపర్యంతం

### 10 రోజులు సహాయక చర్యల్లో సైన్యం.. చప్పట్లు కొడుతూ వయనాడ్ నుంచి వీడ్కోలు



ముందడుగు కేరళ


కేరళలోని వయనాడ్‌లో జరిగిన విపత్తు తర్వాత ఇండియన్ ఆర్మీ చేసిన సాహసాలను ఎవ్వరూ మరిచిపోవడం లేదు. ప్రాణాలను తెగించి సహాయ చర్యలు పాల్గొన్నారు. అర్ధరాత్రి కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. బురదలో కూరుకుపోయారు. దీంతో సైన్యం రంగంలోకి దిగి 400 మందికి పైగా మృతదేహాలను వెలికితీయగా.. ఇంకొందరిని రక్షించారు. వందలాది మంది ఆస్పత్రుల్లో కోలుకుంటున్నారు. దాదాపు 10 రోజుల పాటు సైన్యం సహాయ చర్యల్లో పాల్గొన్నారు. గురువారం రెస్క్యూ ఆపరేషన్ ముగియడంతో ఆర్మీ తిరిగి తమ ప్రాంతాలకు బయల్దేరారు. దీంతో ప్రజలు.. జవాన్లకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గురువారం సహాయక చర్యలు ముగియడంతో జవాన్లు తిరుగు పయనం అయ్యారు. ఈ సందర్భంగా జవాన్లకు వీడ్కోలు పలుకుతూ వయనాడ్ ప్రజలు కన్నీటిపర్యంతమయ్యారు. జవాన్లు వెళ్తుండగా ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ చప్పట్లు కొడుతూ వీడ్కోలు పలికారు. తమకు ఎంతో సాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ముందడుగు
శుక్రవారం, 09-08-2024, హైదరాబాద్

## చరిత్ర సృష్టించిన

# నీరజ్ చోప్రా..

(మొదటిపేజీ తరువాయి)



క్రీడలలో పాల్గొనమని అతన్ని ఒప్పించారు. ఈ క్రమంలోనే క్రీడల్లోకి అడుగుపెట్టిన అతను జావెలిన్ త్రో అథ్లెటిక్ గా మారాడు. పానిపట్‌లోని శివాజీ స్టేడియంలో తన శిక్షణను మొదలుపెట్టాడు. ఒక సంవత్సరం శిక్షణ తర్వాత 23 నీరజ్ చోప్రా.. పంచకులలోని తౌ దేవి లాల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చేరాడు, అక్కడ అతని కోచ్ నసీమ్ అహ్మద్ జావెలిన్ త్రోతో పాటు లాంగ్ రన్నింగ్‌లో శిక్షణ పొందాడు.

నీరజ్ చోప్రా 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. 2022లో ఈ టోర్నీలో రజత పతకాన్ని అందుకున్నాడు. 2022 డైమండ్ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. 2018, 2022 ఆసియా క్రీడల్లో స్వర్ణం, 2018లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో ఛాంపియన్‌గా నిలవడంతో పాటు టోక్యో ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఇప్పుడు పారిస్ లో ఒలింపిక్ సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు.



## వినేశ్ గొప్ప అథ్లెట్.. అద్భుతమైన రెజ్లర్

### స్వర్ణం విజేత అమెరికా రెజ్లర్ సారా హిల్డర్‌బ్రాంట్

ముందడుగు డెస్క్

వినేశ్ గొప్ప అథ్లెట్. అద్భుతమైన రెజ్లర్. ఆమెపై అనర్హత వేటు పడటం బాధాకరమని పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన అమెరికా రెజ్లర్ సారా హిల్డర్‌బ్రాంట్ వెల్లడించింది. బుధవారం అర్ధరాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన ఫైనల్‌లో క్యూబా రెజ్లర్ గుజ్మన్ లోపేజ్‌పై విజయం సాధించిన సారా గోల్డ్‌ను కైవసం చేసుకుంది. లోపేజ్‌కు రజతం దక్కగా.. జపాన్ క్రీడాకారిణి సుసాకీ, చైనా రెజ్లర్ జికీ ఫెంగ్ కాంస్యాలు అందుకొన్నారు. ఈ సందర్భంగా రెజర్ల బరువుపై గోల్డ్ విన్నర్ సారా కీలక వ్యాఖ్యలు చేసింది. వినేశ్ బాధను అర్థం చేసుకోగలనని పేర్కొంది. బరువు కోసం నేను కూడా చాలా చేశా. ఆమె కష్టాన్ని అర్థం చేసుకోగలను. ఈ వార్త తెలియగానే ఫైనల్‌లో తలపడకుండానే బంగారు పతకం వచ్చిందనుకున్నా. పారిస్ ఒలింపిక్స్‌లో విజేతగా నిలిచానని భావించా. కానీ, గంట వ్యవధిలోనే నా సంబరాలకు బ్రేక్ పడింది. ఫైనల్‌లో లోపేజ్‌తో తలపడాలని తెలిసింది. చివరికి విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. నేను కూడా చాలా బరువు తగ్గాల్సి వచ్చింది. అందుకోసం తీవ్రంగా శ్రమించా. వినేశ్ విషయంలో ఇలా జరుగుతుందనుకోలేదు. సెమీస్‌లోనూ చాలా అద్భుతంగా ఆడింది. కానీ, ఆమెకు ఒలింపిక్స్ ఇలా ముగుస్తుందనుకోలేదు. మనస్ఫూర్తిగా వినేశ్‌కు నా మద్దతు తెలుపుతున్నా. ఆమె గొప్ప పోరాటయోధురాలు. రెజ్లర్‌గానే కాకుండా వ్యక్తిగతంగానూ మంచి మనిషి'' అని సారా తెలిపింది.

## ఒలింపిక్స్‌లో భారత

# హాకీ జట్టు కాంస్య పతకం

### ఐదుకు చేరిన భారత్ పతకాల సంఖ్య

ముందడుగు జాతీయం



పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించింది. గురువారం జరిగిన కాంస్య పతక పోరులో 2-1తో స్పెయిన్‌పై గెలుపొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ చేసి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో ఈ ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య ఐదుకు చేరింది. తొలి క్వార్టర్స్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో (18వ నిమిషం) స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీంతో ఆ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. దానిని హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్‌కీపర్ అడ్డుకున్నాడు.

వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ దానిని సద్వినియోగం చేసుకుంది. ఈ సారి హర్మన్‌ప్రీత్ ఎలాంటి పొరపాటు చేయకుండా బంతి గోల్ పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్‌తో హర్మన్‌ప్రీత్ మరో గోల్ చేశాడు. దీంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మూడు పెనాల్టీ కార్నర్‌లు సాధించిన ఇండియా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. మ్యాచ్ మరో నిమిషంలో ముగుస్తుందనగా స్పెయిన్‌కు ఓ పెనాల్టీ కార్నర్ లభించింది. భారత గోల్ కీపర్ శ్రీజేశ్ దానిని అద్భుతంగా అడ్డుకున్నాడు. 60వ నిమిషంలో ప్రత్యర్థికి మరో పెనాల్టీ కార్నర్ రాగా.. సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఒలింపిక్స్‌లో భారత్ 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు కాంస్య పతకాలు దక్కించుకుంది. 2020 టోక్యో ఒలిపిక్స్‌లోనూ భారత్ కాంస్యం గెలిచింది. అంతకుముందు 1968, 1972లో టీమ్ఇండియా కంచు మోగించింది.

## 2025వరకు అంతరిక్షంలోనే

# సునితా విలియమ్స్..?

### ఎనిమిది నెలలు ఐఎస్‌ఎస్‌లో ఉండే అవకాశం

ముందడుగు జాతీయం



భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాలతో రోజుల తరబడి అంతరిక్షంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆమె రాక మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. మరో ఎనిమిది నెలల పాటు అంటే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాసా తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. 8 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. ఆ సాంకేతిక సమస్యను ఇంకా సరిదిద్దకపోవడంతో గత రెండు నెలలుగా వీరిద్దరూ ఐఎస్‌ఎస్‌లోనే ఉండిపోయారు. ఈ క్రమంలోనే వ్యోమగాముల రాకపై నాసా బుధవారం ఓ అప్‌డేట్ ఇచ్చింది. ''బోయింగ్ స్టార్‌లైనర్ తిరిగి భూమ్మీద ల్యాండ్ అయ్యేందుకు సురక్షితంగా లేకపోతే.. వ్యోమగాములను తీసుకొచ్చేందుకు ఎంచుకున్న ఆప్షన్లలో ఒకటి 2025 ఫిబ్రవరిలో ఉంది. అది కూడా స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ వ్యోమనౌకతో..'' అని నాసా పేర్కొంది. దీన్నిబట్టి చూస్తుంటే సునీత, విల్‌మోర్ మరో ఎనిమిది నెలల పాటు ఐఎస్‌ఎస్‌లోనే ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ముందడుగు
శుక్రవారం, 09-08-2024, హైదరాబాద్

# మనిషి జుట్టులో 90 రోజులు.. మూత్రంలో 30 రోజులు

## శరీరంలో వారాల పాటు గంజాయి ఆనవాళ్లు.. గంజాయి వలన అనేక రకాల వ్యాధులు

ముందడుగు ప్రత్యేకం



గంజాయి మనిషి ఆరోగ్యానికి హానికరమని తెలిసినా..? ఈ దురలవాటును మాత్రం మానుకోలేకపోతున్నారు. అయితే గంజాయి తీసుకోవడం వల్ల శరీరంపై తీవ్రమైన ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ యూనివర్సిటీకి చెందిన సైకోఫార్మకాలజిస్ట్ లెన్ మెక్గ్రెగర్ ఈ విషయమై మాట్లాడుతూ.. గంజాయి తాగిన తర్వాత దాని నుంచి విడుదలయ్యే టెట్రాహైడ్రోకానాబినాల్ (టీహెచ్‌సీ) అనే రసాయనం శరీరంలో చాలా వారాల పాటు శరీరంలో అలాగే ఉంటుందని చెబుతున్నారు.

### అన్ని భాగాలపై ప్రభావం

గంజాయి ప్రభావం శరీరంలో దాదాపు అన్ని భాగాలపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. గంజాయి నుంచి విడుదలయ్యే టెట్రాహైడ్రోకానాబినాల్ రసాయనం మనిషి జుట్టులో 90 రోజులు, మూత్రంలో 30 రోజులు, లాలాజలంలో 24 గంటలు, రక్తంలో 12 గంటల పాటు ఉంటుంది. అయితే ఆ వ్యక్తి గంజాయిని ఎన్నిసార్లు తీసుకుంటాడనే దానిపై ఇది ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### రక్తంతో పాటు మెదడుకు..

గంజాయిలోని టీహెచ్‌సీ రసాయనం శరీరంలోని అనేక కణజాలాలకు, అవయవాలకు చేరుతుంది. వీటిలో మెదడు, గుండె, కాలేయం, కొవ్వు ముఖ్యమైనవి. శరీరంలో జీర్ణక్రియ తర్వాత 85 శాతం పదార్థాలు బయటకు వెళ్లిపోతా మిగతావి శరీరంలో పేరుకుపోతాయి. కాలక్రమేణా, శరీర కణజాలాలలో నిల్వ చేయబడిన టీహెచ్‌సీ తిరిగి రక్త ప్రసరణలోకి విడుదల వుతుంది. ఇది తిరిగి కాలేయం ద్వారా జీవక్రియ జరుగుతుంది. గంజాయిలో ఉండే టీహెచ్‌సీ మత్తును పెంచుతుంది. గంజాయిని పీల్చుకున్న వెంటనే టీహెచ్‌సీ రక్తంతోపాటు, మెదడుకు చేరుకుంటుంది. దీంతో మెదడులోని న్యూరాన్లు అదుపు తప్పుతాయి.

### క్యాన్సర్ ముప్పు ఎక్కువ

నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇంజినీరింగ్ అండ్ మెడిసిన్ నివేదిక ప్రకారం.. గంజాయిని సేవించడం వల్ల బైపోలార్ డిజార్డర్ సమస్య వస్తుంది. ఇది నిరాశ, మానసిక సమస్యలకు కారణమవుతుంది. గంజాయి సేవించే వారిలో క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా దీనివల్ల వృషణ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గంజాయిని దీర్ఘకాలంగా సేవించే వారిలో ఊపిరితిత్తుల పనితీరును ప్రభావితం చేస్తుంది. అలాగే ఆస్తమా వంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది.

# వినేశ్ ఫొగాట్‌ను రాజ్యసభకు పంపిద్దాం

### హరియాణా మాజీ ముఖ్యమంత్రి సూచన

ముఖ్యమంత్రి జాతీయం

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్‌కు 'అనర్హత' రూపంలో షాక్ తగిలింది. ఈ క్లిష్ట సమయంలో ఆమెకు దేశమంతా అండగా నిలిచింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత భూపిందర్ సింగ్ హుడా ఒక అడుగు ముందుకు వేసి, ఆమెను రాజ్యసభకు నామినేట్ చేయాలన్నారు. అలాగే ఆయన కుమారుడు దీపిందర్ సింగ్ హుడా కూడా ఇదే తరహాలో స్పందించారు. "ఫైనల్‌కు చేరిన వినేశ్ ఆట నుంచి వైదొలగాల్సి వచ్చినప్పటికీ.. కోట్లాది మంది ప్రజల హృదయాలను గెల్చుకున్నారు. క్రీడా వ్యవస్థ ఓడిపోయింది. బంగారు పతక విజేతలకు ఇచ్చే సౌకర్యాలనే ఆమెకు కల్పించాలి. ధైర్యం, స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఆమే ఈ పదవికి తగిన వ్యక్తి" అని దీపిందర్ హుడా అన్నారు.



# నానమ్మ ఇల్లును కూల్చివేసిన కిమ్

### రాజభవనాన్ని బుల్డోజర్లతో కూలగొట్టాడు

ముందడుగు డెస్క్


ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన అధికారానికి అడ్డం వస్తారని అనుమానిస్తే సొంత వారిని కూడా వదిలిపెట్టరు. గతంలో సవతి సోదరుడిపైనే విషప్రయోగం చేయించిన ఆయన.. తాజాగా నానమ్మపైనే ఆగ్రహాన్ని వెళ్లగక్కాడు. ఆమెకు చెందిన పెద్ద రాజభవనాన్ని బుల్డోజర్లతో కూలగొట్టాడు.

కిమ్ తాత కిమ్ ఇల్ సంగ్ తొలి భార్య కుమారుడి వారసుడే కిమ్ జోంగ్ ఉన్. ఇక భార్య మరణంతో ఇల్ సంగ్ రెండో వివాహం చేసుకొన్నారు. ఆమె పేరు కిమ్ సంగ్ ఏ. వీరి సంతానానికి వారసత్వం అప్పగించేందుకు యత్నాలు జరిగినట్లు తెలియడంతో అంతఃపుర వైరం మొదలైంది. ప్రస్తుత నియంత కిమ్ జోంగ్ ఉన్ తండ్రి కిమ్ జోంగ్ ఇల్ ఆమెను 1994లో హాప్‌జాంగ్ ప్యాలెస్ అనే భవనంలో నిర్బంధించారు. అప్పటికే కిమ్ తాత ఇల్ సంగ్ మరణించారు. ఇది దేశరాజధాని ప్యాంగ్యాంగ్-ప్యాంగ్‌సంగ్‌కు మధ్యలోని ఓ పర్వత ప్రాంతంలో ఉంది. ఇక్కడ దాదాపు 11 హెక్టార్లలో అటవీ ప్రాంతం, హాప్‌జాంగ్ నది ఉన్నాయి. ప్రత్యేక భద్రతా సిబ్బంది రక్షణ, ఇతర ఉద్యోగులు ఇక్కడ పనిచేసేవారు. ఇక తన తండ్రి రెండో భార్య కుమారుడు కిమ్ ప్యాంగ్ ఇల్‌ను దౌత్యవేత్త బాధ్యతలపై ప్రవాసానికి పంపించారు. అంతకు మించి ఆయన తన సవతి తల్లికి హాని తలపెట్టాలని చూడలేదు.

# బైక్ కొనివ్వలేదని తండ్రిని చంపిన కొడుకు

### కామారెడ్డి జిల్లా మద్నూర్‌లో ఘటన

ముందడుగు కామారెడ్డి



బైక్ కొనివ్వమని అడిగితే కొనివ్వలేదని ఆగ్రహానికి గురైన ఓ కుమారుడు తండ్రిని కర్రతో కొట్టి చంపాడు. ఈ విషాదకర సంఘటన కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కొండ కథనం ప్రకారం.. మద్నూర్‌కు చెందిన అర్జున్(64), ఎల్లవ్వ దంపతులు రాళ్లు కొట్టుకుని జీవిస్తున్నారు. వీరి ఏకైక కుమారుడు వెంకట్ బైక్ కొనివ్వమని తండ్రిని అడిగాడు. బుధవారం రాత్రి కూడా అడిగితే, ఇప్పటికే అప్పు ఉందని, తర్వాత చూద్దామని అర్జున్ బదులిచ్చాడు. దీంతో కోపోద్రిక్తుడైన వెంకట్ కర్రతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావమైన అర్జున్ అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హాస్పిటల్‌కు తరలించారు. అర్జున్ మృతితో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థినులతో ఉపాధ్యాయుడు అసభ్యప్రవర్తన

### విచారణ చేపట్టిన జిల్లా ఉన్నతాధికారులు

ముందడుగు ఆంధ్రప్రదేశ్

విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. స్థానిక (మోడల్ స్కూల్) ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రవికుమార్ తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినులు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా కారంపూడిలో ఘటన జరిగింది. దీంతో పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు రవికుమార్‌పై దాడి చేశారు. గురువు స్థానంలో ఉండి అసభ్యంగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల వసతి గృహంలోకి వెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తుంటే పాఠశాల సిబ్బంది, ప్రధానోపాధ్యాయుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే రవికుమార్‌ను విధుల నుంచి తొలగించాలని ఆందోళనకు దిగారు. తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు ఎంఈవో, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు.



ముందడుగు
శుక్రవారం, 09-08-2024, హైదరాబాద్

# గూగుల్‌లో మీరు సెర్చ్ ప్రతి దానిపై నిఘా..




## వీటిని వెతికితే మాత్రం డైరెక్ట్ జైలుకే.. వేటిని సెర్చ్ చేయకూడదో ఒకసారి తెలుసుకుందాం..

ముందడుగు ప్రత్యేకం

ప్రస్తుత కాలంలో అందరి చేతుల్లో ఇంటర్నెట్ అందుబాటులో ఉంది. ప్రపంచంలో చాలా మంది ఏ సమాచారానికి ఐనా గూగుల్లో సెర్చ్ చేస్తారు. గూగుల్లో సెర్చ్ చేస్తున్నప్పుడు అందులో లభించే సమాచారం నిజమా కాదా అన్నది క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. అయితే గూగుల్ సెర్చ్ సమయంలో మనం దేన్ని వెతుకుతున్నామో, దేన్ని వెతక్కూడదో తెలుసుకోవడం ముఖ్యం. గూగుల్ సెర్చ్లో మీరు చేసే చిన్న పొరపాటు మిమ్మల్ని జైలులో పెట్టవచ్చు. మీరు గూగుల్లో దేన్నీ సెర్చ్ చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

### సినిమా పైరసీ గురించి సెర్చ్ చేయొద్దు

చాలా మంది వ్యక్తులు ఉచితంగా సినిమాలు లేదా వెబ్ సిరీస్లను చూడటానికి గూగుల్లో సెర్చ్ చేస్తారు. కానీ మీరు కొత్త సినిమాలను పైరేట్ చేసినా లేదా గూగుల్లో సెర్చ్ చేసినా అది నేరం కిందకు వస్తుంది. మీకు కనీసం మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఇది కాకుండా మీకు రూ.10 లక్షల జరిమానా కూడా పడచ్చు.

### చైల్డ్ పోర్న్ లేదా చైల్డ్ క్రైమ్ గురించి సెర్చ్ చేయొద్దు..

చైల్డ్ పోర్న్ను గూగుల్ ఏమాత్రం ప్రమోట్ చేయదు. మీరు దీని కోసం గూగుల్లో సెర్చ్ చేస్తే ఇది కూడా నేరం కిందకే వస్తుంది. దీనికి సంబంధించి భారతదేశంలో చట్టం కఠినంగా ఉంది. పోక్సో చట్టం 2012లోని సెక్షన్ 14 ప్రకారం చైల్డ్ పోర్న్ చూడటం, అలాంటివి క్రియేట్ చేయడం, సేవ్ చేయడం కూడా నేరం కిందకే వస్తుంది. మీరు ఈ కేసులో పట్టుబడితే మీపై తగిన చర్యలు తీసుకోవచ్చు. ఈ నేరానికి ఐదు నుంచి ఏడు సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది

### బాంబులు తయారు చేసే పద్ధతి

గూగుల్లో బాంబులు లేదా ఆయుధాలను తయారు చేసే పద్ధతిని తెలుసుకోవడానికి ప్రయత్నించవద్దు. మీరు ఇలా చేస్తే భద్రతా సంస్థల రాడార్పైకి వస్తారు. మీపై తగిన చర్యలు కూడా తీసుకోవచ్చు. అంతే కాదు ప్రెషర్ కుక్కర్ బాంబు తయారీ విధానాన్ని గూగుల్లో




సెర్చ్ చేయడం కూడా నేరం కిందకే వస్తుంది.

### అబార్షన్ గురించి కూడా సెర్చ్ చేయకూడదు

గూగుల్లో అబార్షన్ గురించి ఎప్పుడూ సెర్చ్ చేయకూడదు. ఎందుకంటే డాక్టర్ అనుమతి లేకుండా అబార్షన్ చేయడం భారతదేశంలో చట్టవిరుద్ధం. మీరు దీని గురించి గూగుల్లో సెర్చ్ చేస్తే, మీరు ఘోరంగా దొరికిపోయే అవకాశం ఉంది. అలాగే భద్రతా కోణం నుంచి కూడా ఇది సరైనది కాదు. దీన్ని గూగుల్లో ఎప్పుడూ సెర్చ్ చేయవద్దు.

### సెర్చ్ చేయకూడని మరిన్ని విషయాలు ఇవే...

గూగుల్లో ఎలాంటి నేర కార్యకలాపాల గురించి శోధించవద్దు. అలాగే అత్యాచార బాధితురాలి పేరును కూడా వెతకకూడదు. ఇక నుంచి గూగుల్లో ఏదైనా సెర్చ్ చేసేటప్పుడు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుంటే మనం ప్రమాదంలో పడకుండా ఉంటుంది.

---

# ఆదాయంలో ₹600 కోట్లు దాటిన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్

ముందడుగు హదరాబాద్

Payments Bank

భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ బ్యాంక్ ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, 30 జూన్ 2024తో ముగిసిన మొదటి త్రైమాసికానికి ఏకీకృత ఫలితాలను ప్రకటించింది. ఒక ముఖ్యమైన మైలురాయిగా, మొదటిసారిగా బ్యాంక్ త్రైమాసిక ఆదాయం ₹610 కోట్లకు వృద్ధి చెందగా, ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే 52% పెరిగింది. బ్యాంక్ నికర లాభాలు ₹7.2 కోట్లకు చేరుకున్నాయి. ఇది ఏడాది నుంచి ఏడాదికి 41% వృద్ధి చెందింది. త్రైమాసికంలో, బ్యాంక్ నెలవారీ లావాదేవీల వినియోగదారులు (MTU) 88 మిలియన్‌లను అధిగమించగా, వినియోగదారులు డిపాజిట్‌లకు ప్రోత్సాహాన్ని అందించారు. ఇది ఏడాది నుంచి ఏడాదికి 53% వృద్ధి చెంది ₹2,943 కోట్లకు చేరుకుంది. బ్యాంక్ వార్షిక స్థూల సరుకుల విలువ (GMV) ₹3,400 బిలియన్లకు పైగా ఉంది.

---

# మూడు గంటల్లో 688 కేసులు నమోదు

## ట్రాఫిక్ నియమాలను మరింత కఠినం



ముందడుగు హైదరాబాద్

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం రాంగ్ సైడ్ డ్రైవింగ్ తోనే జరుగుతుంటాయని పోలీసులు చెబుతున్నారు. ట్రాఫిక్ నియమాలను మరింత కఠినంగా అమలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనదారులపై బుధవారం కొరడా ఝుళిపారు. నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్, డీసీపీ రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు సిటీ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మూడు గంటల్లో 688 కేసులు నమోదు చేశారు. అలాగే చాలా మంది కూడా హెల్మెట్ పెట్టుకోవడం లేదు. ఫైన్ పడినా లైట్ తీసుకుంటున్నారు. ఎప్పుడైనా డిస్కౌంట్ ఇచ్చినప్పుడు కట్టుకుందాం లే అని అనుకుంటున్నారు.

ముందడుగు
శుక్రవారం, 09-08-2024, హైదరాబాద్

## ఎంగేజ్మెంట్ చేసుకున్న నాగచైతన్య

నాగచైతన్య శోభిత ధూళిపాళ్లతో ఏడడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో ప్రధమ ఘట్టంగా ఈరోజు వీరిద్దరికి సంబంధించిన ఎంగేజ్మెంట్ ఇరు కుటుంబ సభ్యుల మధ్య జరిగింది. ఈ విషయాన్ని స్వయంగా నాగార్జున అధికారికంగా ప్రకటించాడు. అయితే చైతన్య, శోభిత ఎంగేజ్మెంట్‌కు ముందు సమంత చేసిన పోస్ట్ ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో.. 'కష్టాలను, ప్రతికూల పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కొన్న వాళ్ళు.. ఎప్పుడూ ఒంటరి వాళ్ళు కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి..' అంటూ సమంత రాసుకొచ్చింది. అయితే.. సమంత ఈ పోస్ట్ వినేష్ ఫోగట్ గురించి పెట్టింది. ఒలింపిక్స్‌లో వినేష్ ఫోగట్ పై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. అయితే.. సామ్ ఉద్దేశం వేరే అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వినేష్ ఫోగట్‌తో పాటు పరోక్షంగా తన జీవితాన్ని ప్రస్తావిస్తూ పోస్ట్ చేసిందని.. చైతన్య, శోభిత ఎంగేజ్మెంట్ నేపథ్యంలోనే సమంత ఈ పోస్ట్ పెట్టినట్టుగా అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా.. చై, శోభిత ఎంగేజ్మెంట్ చేసుకొని షాక్ ఇచ్చారనే చెప్పాలి.



## లావణ్య కేసులో నటుడు రాజ్ తరుణ్‌కు హైకోర్టులో ఊరట



టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. అతడికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. తనను మోసం చేశాడు అంటూ లావణ్య అనే యువతి రాజ్ తరుణ్‌పై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టిన విషయం తెలిసిందే. లావణ్య ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసి విచారణకు హాజరు కావాల్సిందిగా కోరారు. అయితే దీనిపై రాజ్ తరుణ్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అతడికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. అలాగే.. రూ.20వేలతో రెండు పూచికత్తులు సమర్పించాలని ఆదేశించింది. ఇటీవల 'పురుషోత్తముడు' 'తిరగబడరసామీ' అనే సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు రాజ్ తరుణ్. వారం గ్యాప్‌లో వచ్చిన ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచాయి.

# కమిటీ కుర్రోళ్లు అందరికీ కనెక్ట్ అవుతారు



పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ 'కమిటీ కుర్రోళ్ళు' ఆగస్టు 9న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాను దర్శకుడు యదువంశీ డెరెక్ట్ చేయగా, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాత నిహారిక కొణిదెల మీడియాతో ముచ్చటించారు. ఈ సినిమా గురించి ఆమె పంచుకున్న కొన్ని విశేషాలు.

○ ఈ సినిమా కథ విన్నాక ఈ చిత్రంలో నా పేరు కనిపించాలని అనుకున్నాను. ఫీచర్ ఫిల్మ్ చేయాలని అనుకున్న టైంలో అంకిత్ ద్వారా ఈ కథ నా దగ్గరకు వచ్చింది. మ్యూజిక్‌తో పాటుగా ఈ కథను నాకు వినిపించారు. సిటీలో పుట్టి పెరిగిన నేను జాతర ఎక్స్‌పీరియెన్స్ చేయలేదు. కానీ నాకు కళ్లకు కట్టినట్టుగా వంశీ చూపించాడు. నెరేషన్ అద్భుతంగా ఇచ్చాడు. ఓటీటీలో అయినా థియేటర్లో అయినా సినిమా మేకింగ్ ప్రాసెస్ ఒకటే. అందుకే ఈ కథను ఎలాగైనా నిర్మించాలని ఫిక్స్ అయ్యా.

○ 12 ఏళ్లకు ఒకసారి వచ్చే జాతర చుట్టూ ఈ కథ నడుస్తుంది. మూడు తరాలను చూపించేలా ఈ కథ ఉంటుంది. వంశీ గారి పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్‌లు కూడా ఇందులో ఉన్నాయి.

○ 11 మంది అబ్బాయిల కారెక్టర్లో నన్ను నేను ఊహించుకొన్నాను. సినిమాను చూసే ప్రతీ ఆడియెన్ ఏదో ఒక కారెక్టర్‌తో ట్రావెల్ చేస్తారు. ప్రతీ ఒక్కరూ సినిమాకు కనెక్ట్ అవుతారు.

○ టాలెంట్ మాత్రమే కాదు.. క్రమశిక్షణ ఉంటేనే ఇండస్ట్రీలో ఎదుగుతారని చిరంజీవి గారు చెబుతుంటారు. ఆ క్రమశిక్షణ నేను వంశీలో చూశాను. ఆయన సినిమా కోసం చాలా కష్టపడ్డారు.

○ మా నాన్నకి కూడా వంశీ నెరేషన్ ఇచ్చారు. మామూలుగానే మా నాన్నకి నచ్చక పోతే వెంటనే లేచి వెళ్లిపోతారు. కానీ వంశీ చెప్పిన కథ మా నాన్నకి కూడా చాలా బాగా నచ్చింది.

○ మా అన్నా, వదినలు సినిమాను చూశారు. వాళ్లకి సినిమా బాగా నచ్చింది. బయటి వాళ్ల పొగడ్తలు, క్రిటిసిజం పట్టించుకోను. మా అన్న ఎప్పుడూ స్ట్రెయిట్ ఫార్వార్డ్‌గా చెప్పేస్తుంటారు. ఈ మూవీ చూసి వెంటనే నన్ను పిలిచి అభినందించారు.

○ కమిటీ కుర్రోళ్లు టైటిల్‌ను ముందే ఫిక్స్ చేశారు. నాకు కమిటీ కుర్రోళ్లు అంటే ఏంటో తెలియదు. పండుగలు, పబ్బాలు, గొడవలు ఇలా ఏది ఉన్నా కమిటీ కుర్రాళ్లే ముందుంటారని వంశీ చెప్పారు.

○ మంచి కథలు, కాన్సెప్ట్‌లు, స్క్రిప్ట్‌లకే ప్రాధాన్యం ఇస్తా. పాత్ర బాగుంటే మిగతా అంశాల గురించి అంతగా పట్టించుకోను. చిన్న పాత్ర అని, చిన్న హీరో అని కూడా ఆలోచించను. కథ బాగుండి.. పాత్ర నచ్చితే సినిమాల్లో నటిస్తాను.

○ వారసత్వం ఉంది కదా అని సినిమాల్లోకి వస్తే సక్సెస్ అవ్వలేరు. సినిమా అంటే ప్యాషన్, ఇష్టం ఉండాలి. ఇండస్ట్రీలో ఎంతో కష్టపడాలి. అప్పుడే విజయం